క్లుప్తంగా

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

గుమ్మఘట్ట/కణేకల్లు: ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) విశ్వనాథరెడ్డి సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గుమ్మఘట్ట మండల కేంద్రంలో ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లతో పాటు వివిధ వాహనాల యజమానులు, డ్రైవర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ సునీత, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆయన కణేకల్లు నుంచి కర్ణాటకలోని చెలికేరకు వరిపొట్టును తీసుకెళుతున్న రెండు లారీలకు రూ.25వేల చొప్పున జరిమానా విధించారు. కర్ణాటకు చెందిన బొలెరో జీపు అనుమతి లేకుండా తిరుగుతుండటంతో రూ.10 వేలు జరిమానా వేశారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

విడపనకల్లు: మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆటో, లారీ డ్రైవర్లతో సీఐ సమావేశం నిర్వహించి డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ ఎస్‌ఐ వెంకటస్వామి, పోలీసులు పాల్గొన్నారు.

రథసప్తమి పోస్టర్ల విడుదల

ఉరవకొండ రూరల్: పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 28న నిర్వహించే రథసప్తమి, కల్యాణోత్సవ కార్యక్రమం పోస్టర్లను ఆలయ ఈఓ కె. విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకానాథాచార్యులు, బాలాజీస్వామి, గుండుస్వామి విడుదల చేశారు. వారు మాట్లాడుతూ స్వామి ఒకే రోజు నాలుగు ప్రధాన వాహనాలపై విహరిస్తారన్నారు. ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకూ నిర్వహించే కల్యాణోత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయన్నారు.

వాటర్‌షెడ్ పనులతో అభివృద్ధి

కళ్యాణదుర్గం రూరల్: వాటర్‌షెడ్ పనులతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రాజెక్ట్ పీఓ శ్రీవిద్య అన్నారు. ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బోరంపల్లిలో గ్రామసభ నిర్వహించారు. పీఓ మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వచేసి భూగర్భ జలాలను పెంపొందించడమే వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ లక్ష్యమన్నారు. వాటర్‌షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, టీఏ వీరన్న, సచివాలయ కార్యదర్శి అనిల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రికార్డులు పారదర్శకంగా ఉండాలి

కుందుర్పి: సాగు భూములను సంబంధించిన రెవెన్యూ రికార్డులు పారదర్శకంగా ఉండాలని తహసీల్దార్ విజయకుమారి సూచించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌ఐలు, వీఆర్‌ఓలకు రెవెన్యూ రికార్డుల నమోదు, భూముల రీ సర్వేపై ఆమె సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి, ఆర్‌ఐ రమాదేవి, వీఆర్‌ఓలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

వజ్రకరూరు: ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు పాటిస్తే రోగాలు దరిచేరవని గడేహోతురు పీహెచ్‌సీ వైద్యాధికారి పద్మ సూచించారు. గురువారం మండలంలోని కడమలకుంట గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు నాగేంద్రప్రసాద్, సరోజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ అమృత, హెల్త్ అసిస్టెంట్లు చంద్రా, వనజాక్షి, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

విడపనకల్లు: ఉరవకొండ పట్టణంలో స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని వడ్డె సంఘం నాయకులు భీమేష్, మడకశిర, మల్లికార్జున, గంగాధర్, రామన్న, నారాయస్వామి తదితరులు మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డిని కోరారు. గురువారం మండలంలోని గడేకల్లు గ్రామంలో మాజీ ఎమ్మెల్యేను వారు కలసి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

గుమ్మఘట్ట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్ సూచించారు. మండలంలోని మారెంపల్లి, భూపసముద్రం, బేలోడు, రంగచేడు, కలుగోడు, గోనబావి గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో సచివాలయ కన్వీనర్లు, ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మంజునాథ, సర్పంచ్‌లు ఉమేష్, అనిల్, ఎంపీటీసీ ఈరన్న, రాజప్ప, బేలోడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలను పూర్తిచేయండి

కళ్యాణదుర్గం రూరల్: పక్కా ఇళ్లను లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ లోక్‌నాథ్‌చౌదరి సూచించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ సురేష్‌తో కలిసి గురువారం మండలంలోని బోరంపల్లిలో ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. గ్రామంలో 48 మందికి పీఎంఏవై(జీ) కింద ఇళ్లు మంజూరయ్యాయన్నారు. ఇంకా 52 మంది లబ్ధిదారులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం



కళ్యాణదుర్గం రూరల్: మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



విడపనకల్లు : గడేకల్లులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గం: దొడగట్టలో లబ్ధిదారురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- 'గడప గడప'లో అపూర్వ స్పందన

కంబదూరు: ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రతి ఇంటికీ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి మూడున్నరేళ్ల జగనన్న పాలనలో పేదలకు చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని ఆమె కోరారు. అనంతరం మంత్రి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు, వైస్ ఎంపీపీ బీమేష్, సర్పంచ్ సాకే గంగాధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగమూర్తి, నాయకులు కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, బసప్ప, నాగన్న, సునీల్, పురుషోత్తం, వెంకటేశులు, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలి

కళ్యాణదుర్గం రూరల్: పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు.మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, వైస్ సర్పంచ్ నాగరాజు, పార్టీ స్పోక్స్ ప్రతినిధి తలారి వెంకటేశులు, ఎంపీపీ మారుతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, ఎంపీడీఓ బాలాజీ, ఎంఈఓ విజయకుమారి, సచివాలయ కన్వీనర్లు సి.వెంకటేశులు, నారాయణ, సి.నారాయణ, గొల్ల నరసింహులు, రామ్మూర్తి, గొల్ల వెంకటేశులు, తిమ్మిశెట్టి, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను తిరగ రాసిన సీఎం జగన్

విడపనకల్లు: సంక్షేమం, అభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రను తిరగరాశారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గడేకల్లులో సచివాలయం-1 పరిధి, ఎస్సీ,బీసీ కాలనీలో గడప గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మూడున్నరేళ్లలో ఒక్క గడేకల్లు గ్రామానికే రూ.19.50 కోట్లు వివిధ సంక్షేమ పథకాలు ద్వారా అందించారన్నారు. 2024లో మరోసారి రాష్ట్ర ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తారని, 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ప్రభంజనాన్ని తట్టుకోలేక చంద్రబాబు ప్రజల వద్దకెళ్లి 'నన్ను ఒక్కసారి గెలిపించండి.. ఇవే నాకు చివరి ఎన్నికలు' అని భిక్షాటన చేస్తున్న తీరును చూసి రాష్ట్ర ప్రజలంతా కూడా చంద్రబాబు పనైపోయిందని నవ్వుతున్నారన్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యేతో కలిసి మహిళా సంఘాల సభ్యులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు, ఎంపీపీ కరణం పుష్పావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసన్న, విడపనకల్లు సొసైటీ చైర్మన్ బోయ శ్రీరాములు, నాయకులు కరణం భీంరెడ్డి, భరత్‌రెడ్డి, గాజుల చిన్న వెంకటేశులు, పాలికి దేవేంద్ర, డి.సుధాకర్‌రెడ్డి, ప్యాపిలి నాగరాజు, చిట్టిబాబు, కురుబ రమేష్, కుళ్లాయిస్వామి, ఎంపీటీసీ ఓబుళేసు, సర్పంచులు రామాంజినరెడ్డి, కేశన్న, రాజశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఆర్‌ఐ గోవిందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంత వరకూ 'జగన్' వెంటే నడుస్తాం

డి హీరేహాళ్(రాయదుర్గం): బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేదలంతా ఈ రోజు మూడు పూటల అన్నం తినగలుతున్నామంటే అది ఒక్క 'జగన్' పుణ్యమేనని, టీడీపీ నాయకులు చెప్పే కల్లిబుల్లి మాటలు నమ్మి తినేకూటిలోకి తామేల మట్టి వేసుకుంటామంటూ డి హీరేహాళ్ మండలం పాతహడగలి, దొడగట్ట గ్రామస్తులు అన్నారు. గురువారం రెండు గ్రామాల సర్పంచులు లీలావతి, లక్ష్మిదేవి, ఎంపీటీసీ కల్యాం అనిత, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజీనాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, ఎంపీడీఓ భాస్కర్‌బాబుతో కలసి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. విప్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకూ జగన్ వెంటే నడుస్తామన్నారు. అనంతరం విప్ విలేకరులతో మాట్లాడారు.. చంద్రబాబుతో పాటు పుత్రుడు, దత్తపుత్రుడు, దుష్ట చతుష్టయం అంతా ఏకమై దుష్ప్రచారం చేసినా ప్రజల నుంచి సీఎం జగన్‌ను వేరు చేయడం సాధ్యం కాదన్నారు. టీడీపీ వెంటిలేటర్‌పై ఉందని, 2024 తర్వాత ఆ పార్టీని ప్రజలే బంగాళాఖాతంలో కలిపేస్తారన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపన కలిగిన వారంతా జగన్ వెంట నడవాలన్నారు. మురికి కాలువను అనంతపురం, బాబును హైదరాబాద్‌కు పంపేలా మీ రంతా కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, కాదలూరు హనుమంతరెడ్డి, రాళ్ల తిమ్మారెడి, సర్పంచులు బోయ మల్లికార్జున, హనుమంతరెడ్డి, కల్యం సురేష్, డాబా మంజు, వన్నూర్‌స్వామి, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



పేదల సంక్షేమానికి ఇంతలా కట్టుబడి పనిచేసే ప్రభుత్వాన్ని మునుపెన్నడూ చూడలేదు. మా కుటుంబంలో నాతో పాటు మా అత్త కురుబ లక్ష్మక్కకు వివిధ పథకాల రూ.1,83,355 ఈ మూడున్నరేళ్లలో లబ్ధి చేకూరింది. మాలాంటి పేదలకు ఈ మొత్తం చాలా పెద్దది. ఇలా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు దక్కాయి. సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– రాజేశ్వరి, దొడగట్ట, డి హీరేహాళ్

అభ్యుదయవాది యోగి వేమన

సాక్షి నెట్‌వర్క్: యోగి వేమన తన చందస్సు, పద్యాలతో సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలను రూపుమాపిన గొప్ప అభ్యుదయవాది అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. కళ్యాణదుర్గంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం యోగి వేమన జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపద, నృత్య సృజనాత్మక అకాడమీ చైర్మెన్ బాబురెడ్డి, నాయకులు నరేంద్రరెడ్డి, గోళ్ల మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సోమనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వన్నూర్‌రెడ్డి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక శాఖా గ్రంథాలయంలో యోగి వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ, గ్రంథాలయాధికారి శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే వేమనను



కళ్యాణదుర్గం: వేమన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, పార్టీ నాయకులు



డీహీరేహాళ్: వేమన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

మించిన కవులు చరిత్రలో లేరని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని దొడగట్టలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయదుర్గం పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు. ఆ సంఘం నాయకుడు రిటైర్డ్ ఆర్‌ఐ రాజగోపాల్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన వేమన చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే రాయదుర్గం, కళ్యాణదుర్గం, వజ్రకరూరు, బెళుగుప్ప మండలాల్లో వేమన జయంతి వేడుకలు నిర్వహించారు.

ప్రతి మహిళకూ ఆర్థిక భరోసా అందించాలి

కళ్యాణదుర్గం: మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి సభ్యురాలికీ ఆర్థిక భరోసా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని లైవ్‌లీ హుడ్ ప్రాజెక్ట్ మేనేజర్ రాధారాణి అన్నారు. స్థానిక మానస మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం వైకేపీ పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ఎస్‌ఆర్‌ఎల్‌ఎం డేటా ఎంట్రీపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ స్థాయిలో సంఘాల పనితీరు, ఉన్నతి రుణాల రికవరీ, స్త్రీనిధి బకాయిల రికవరీ, కొత్త రుణాల మంజూరు, సీఐఎఫ్ రికవరీ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చేయూత డీపీఎం సత్యనారాయణ తెలిపారు. ఉన్నతి ఏపీఎం సుభద్రమ్మ, ఇతర మండలాల ఏపీఎంలు, శ్రీనిధి మేనేజర్లు, లీగల్ కో ఆర్డినేటర్లు, సీసీలు, ఎంఎస్‌ఏలు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

కుందుర్పి: మండలంలోని మలయనూరులో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి గురువారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని బీఎన్ హళ్లి (బానేపల్లి)లో శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విద్యావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున , ఎంపీడీఓ కొండయ్య గురువారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి

కంబదూరు: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో జరుగుతున్న మారెమ్మ జాతరలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మారెమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిని సర్పంచ్ సంధ్య, హరినాథ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల మండిపాటు

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్, అటవీ, విద్యా, మత్స్య , రవాణా శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. కొన్ని శాఖలకు సంబంధించి కింది స్థాయి ఉద్యోగులు వచ్చారు. దీంతో ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై మండిపడ్డారు. అధికారులు హాజరు కాకపోతే వారి శాఖలకు సంబంధించిన సమస్యలపై ఎవరితో చర్చించాలని ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నా పట్టించుకోరా అని వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, సర్పంచులు ఓబుళమ్మ, లలితమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రమేష్ తదితరులు సీడీపీఓ ధనలక్ష్మిని ప్రశ్నించారు. ఉన్నతి పథకం కింద అర్హులైన ఎస్సీ,ఎస్టీలకు రుణాలు దక్కడం లేదని, కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శించి సభ్యులకు అన్యాయం చేస్తుంటే చర్యలు తీసుకోరా అని ఏపీఎం మధుసూదన్‌ను వైస్ ఎంపీపీ దేవా ప్రశ్నించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ ఎంకే బాషా, ఏఓ నవత, పీఆర్ ఏఈ శ్రీనివాసులు, డాక్టర్ లక్ష్మీనారాయణ, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేయించుకోవాలి

వజ్రకరూరు: రబీలో పంటలు సాగు చేసిన రైతులు వెంటనే రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాస్ సూచించారు. ఏఓగా శ్రీనివాస్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న వ్యవసాయ అధికారి మధుకర్ అనంతపురం ఎస్‌ఈటీసీకి బదిలీ అయ్యారు. ఈనేపథ్యంలో తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలో ఏఈఓగా పనిచేస్తున్న శ్రీనివాస్ పదోన్నతిపై ఇక్కడకు బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను వెంటనే సంబంధింత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. కందుల కొనుగోలుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.6,600గా నిర్ణయించిందన్నారు. కందులు విక్రయించాలనుకునే రైతులు వెంటనే రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

సంక్షిప్త సమాచారం

నిర్మాణ పనుల పరిశీలన

కణేకల్లు: కణేకల్లులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో రూ.22లక్షల వ్యయంతో నిర్మిస్తున్న విద్యుత్‌శాఖ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఏపీఎస్‌పీడీసీఎస్ సివిల్ విభాగం ఏడీఈ రాధాకృష్ణ, ఏఈఈ అప్పరావు గురువారం పరిశీలించారు. కాంక్రీట్ బెడ్డింగ్ పనులు ప్రారంభం కావడంతో అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.

ఫాదర్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా ఫాదర్ ఫెర్రర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద గురువారం ఆయా సంఘాల నాయకులు అక్కులప్ప, నారాయణస్వామి, శ్రీరాములు, గురుమూర్తి, ఆర్‌కే రాజు, తిప్పేస్వామి నాయక్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మట్టిదిబ్బల తొలగింపు

వజ్రకరూరు: మండలంలోని రూపానాయక్‌తండాలోని ప్రధాన రహదారిలో మట్టి దిబ్బలు పేరుకుపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచు కొర్రా శివాజీనాయక్ గురువారం జేసీబీతో మట్టి దిబ్బలను తొలగించి రోడ్డు వెడల్పు చేయించారు. అలాగే గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పెరిగిన ముళ్ల పొదలను కూడా జేసీబీతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచును గ్రామస్తులు అభినందించారు.

హత్యాయత్నం కింద కేసు నమోదు

ఉరవకొండ: మండలంలోని షేక్షానుపల్లి గ్రామ సమీపంలో జరుట్ల రాంపురం గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తి ఫక్కీరప్పపై వేటకొడవలితో బుధవారం దాడి చేశాడు. ఘటనపై పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వివాహేతర సంబంధం విషయమై షేక్షానుపల్లి సమీపంలో ఫకీరప్పపై వేటకొడవలితో వీరేష్ దాడి చేసి గాయపరిచాడు. అతి కష్టం మీద అక్కడి నుంచి తప్పించుకుని ఫక్కీరప్ప 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్‌ఐ వెంకటస్వామి గురువారం తెలిపారు.

ప్రతి విద్యార్థీ పదిలో ఉత్తీర్ణత సాధించాలి

బ్రహ్మసముద్రం: ప్రతి విద్యార్థీ ఉన్నత శిఖరాలకు చేరాలంటే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తహసీల్దార్ బాలకిషన్, ఎంపీడీఓ వెంకటనాయుడు, ఎంఈఓ ఓబుళపతి సూచించారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అనంత సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్ నియామకం

వజ్రకరూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పోతన్న నియామకమయ్యారు.ఇక్కడ పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్‌నాయక్ పదోన్నతిపై రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా గార్లదిన్నె మండలానికి బదిలీ అయ్యారు. ఈనేపథ్యంలో పెద్దవడుగూరు మండలంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ పోతన్న వజ్రకరూరు మండలానికి బదిలీ అయ్యారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్: పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని ఎంఈఓ విజయకుమారి తెలిపారు. మండలంలోని గోళ్ల ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను గురువారం రాత్రి ఆమె సందర్శించారు.

చింత ఫలసాయం వేలం

రాయదుర్గం రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామ పరిధిలో ఉన్న చింతచెట్ల నుంచి ఈ ఏడాది ఫలసాయం పొందడం కోసం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గురువారం సర్పంచ్ వెంకటమ్మ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. బోయ నరసింహులు రూ.17,300కు వేలం పాడి హక్కులు పొందినట్లు పంచాయతీ కార్యదర్శి హేమంత్‌రాజు తెలిపారు. అలాగే మల్లాపురం చెరువులో చేపలు పెంచి, విక్రయించుకునేందుకు వేలం నిర్వహించగా నాగరాజు రూ.12,500కు వేలం ద్వారా హక్కులు పొందాడన్నారు.

పంటకోత ప్రయోగాలు

ఉరవకొండ: మండలంలోని షేక్షానుపల్లిలో మిరప పంటకోత ప్రయోగాలు గురువారం వ్యవసాయ శాఖ అధికారులు, రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, ఆర్‌బీకె సిబ్బంది నిర్వహించారు. రైతు కల్లూరు శ్రీరాములు పొలంలో 11.850 కిలోల దిగుబడి వచ్చిందని అధికారులు తెలిపారు. ఈసందర్భంగా ఉరవకొండ డివిజన్ ఏడీఏ పద్మజ, ఏఓ శశికళ మాట్లాడుతూ ఖరీఫ్‌లో కంది పంట వేసి ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులు విక్రయాల కోసం ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

విడపనకల్లు: మండలంలోని వేల్పుమడుగులో రైతు నాగలక్ష్మి జొన్న పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 3.635 కిలోలు, రామలింగ పొలంలో 5.685 కిలోల దిగుబడి వచ్చిందని వ్యవసాయాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర, వీఏఏ కుళ్లాయినాయక్, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పు

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గొల్లలదొడ్డిలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు పెట్టడంతో రైతు గొల్ల దొక్కు ముత్తప్పకు చెందిన రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. బాధితుడి వివరాల మేరకు.. గురువారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తరువాత ఇంటి సమీపంలో ఉన్న దొడ్డిలోని గడ్డివాములకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వచ్చి మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అప్పటికే ఆరు ట్రాక్టర్ల వేరుశనగ పొట్టు, నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డి దగ్ధమైనట్లు బాధితుడు వాపోయాడు. రూ.1.50 లక్షలు నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపాడు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

ఉరవకొండ: మండలంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని రేణుమాకుపల్లి గ్రామంలో ఊరి దేవర కార్యక్రమానికి వచ్చి శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన నరసింహులు తన కొడుకు బాలచంద్రతో కలిసి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. చిన్నముష్టూరు సమీపంలో కారు ఢీకొనడంతో బాలచంద్ర తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ప్రమాదంలో డీజిల్ ఆటోలో తిరుగు ప్రయాణమైన హొస్పెట్ పట్టణానికి చెందిన ఎర్రిస్వామి వేగంగా వెళ్తున్న ఆటోలో నుంచి జారిపడ్డాడు. తలకు బలమైన గాయాలవడంతో అతడిని అనంతపురానికి తరలించారు. ప్రమాద ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డ్రైవర్‌కు..

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో గురువారం ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మాంతేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే కనగానపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారుడు పెద్దారెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆటో డ్రైవర్ కుటుంబసభ్యులు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవం సురక్షితం

బొమ్మనహాళ్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం సురక్షితమని, గర్భిణులు రక్త పరీక్షలు చేయించుకున్న తరువాతనే నెలసరి పరీక్షలు చేసుకోవాలని శ్రీధరఘట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి గీతాభార్గవి సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మాతాశిశు మరణాల నివారణ కోసం ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలన్నారు. అలాగే వైఎస్సార్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించి వృద్ధు, వివిధ జబ్బులతో బాధపడేవారికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కౌలు రైతు మృతి

బెళుగుప్ప: మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు కురుబ ఎర్రిస్వామి(55) అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. భూములను కౌలుకు తీసుకుని ఆర్థికంగా నష్టపోయి తీవ్ర మనస్థాపానికి గురై నెల రోజుల క్రితం అధిక మోతాదులో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రూ.10,000, బెళుగుప్ప సచివాలయం-1 కన్వీనర్ కరుణాకర్ రూ.5,000, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ రూ.5000, పురుషోత్తంరాజు రూ.2,000తో పాటు దుద్దేకుంట దేవనాథ్‌రెడ్డి, ఎర్రగుడి నరిగన్న, కూడేరు లక్ష్మన్న, ఉరవకొండ సురేంద్ర తదితరులు మృతుడి కుమారుడు మహేష్‌కు ఆర్థికసాయం అందించారు. కాగా మృతుడి భార్య కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందగా కుమార్తెకు వివాహమైంది.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



డబ్ల్యూబీఎం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీ నుంచి బాలికల గురుకుల పాఠశాల మీదుగా వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్ వరకూ రోడ్డు నిర్మాణానికి గురువారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ.29 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ రోడ్డు వల్ల జగనన్న కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ నిధులతో వ్యాటర్ బాండ్ మెకడామ్(డబ్ల్యూబీఎం) రోడ్డు నిర్మిస్తామన్నారు. అలాగే జీఎంసీ బాలయోగి గురుకుల పాఠశాల వరకూ రోడ్డును విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బ్యాంకు ఓబుళేసు, ఎంపీటీసీ మంజుల, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ షేక్షావలి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరం, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, నాయకులు బసవరాజు, గోవిందు, వెంకటేష్, వశికేరి మల్లి, పామిడి సలీం తదితరులు పాల్గొన్నారు.